మత్తురహిత జిల్లాగా మార్చాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు

గద్వాల, ఆగస్టు 14: మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషిచేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మాదకద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలల వద్ద డ్రగ్స్‌ను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా అధికారులు చూడాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మత్తు, గంజాయి రవాణా జరుగకుండా సమన్వయంతో పర్యవేక్షించాలని సూచించారు. ప్రత్యేకంగా రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్లలో గట్టి నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో ప్రజలు మత్తు పదార్థాలను వినియోగించకుండా, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు గోవిందర్‌నాయక్, ఫర్వేజ్‌అహ్మద్, సాయినిధిరెడ్డి, ఎస్తేర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

- వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెబ్బేరు దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఆత్మకూరు, ఆగస్టు 14: రోగులకు మెరుగైన సేవలందించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం మండలంలోని తిప్డంపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. భవనాన్ని పరిశీలించి తగిన వసతులు సమకూర్చేలా ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో జ్వరసర్వే చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా దోమల వ్యాప్తిని నియంత్రించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి నందకిశోర్, ఎంపీడీవో సుజాత, ఎంపీవో శ్రీరామ్‌రెడ్డి, సీహెచ్‌వో సురేశ్, ఎంపీహెచ్‌ఈవో విద్యాసాగర్, ఆరోగ్య పర్యవేక్షకుడు సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జ్వర సర్వే నిర్వహించాలి

పెబ్బేరు, ఆగస్టు 14: ప్రతిరోజూ జ్వరం సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమం లో పల్లె దవాఖాన వైద్యుడు చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, సిబ్బంది రాజశేఖర్, రాజేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించిన ఎస్పీ

రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినం వేడుకలకు వచ్చే ప్రజలు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని పోలీస్ అధికారులకు ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు, పోలీస్ సిబ్బంది పరేడ్ రిహార్సల్స్‌ను ఎస్పీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలియజేశారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ గుణశేఖర్, ఆర్‌ఐ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

పోలీస్ వాహనాల తనిఖీ

వనపర్తి టౌన్, ఆగస్టు 14: జిల్లా పరిధిలోని పోలీస్ వాహనాల పనితీరు, వాటి నిర్వహణను ఎస్పీ రావుల గిరిధర్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌తో బుధవారం పరిశీలించారు. వాహనాల పనితీరు, నిర్వహణపై రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ఎస్పీకి నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో వాహనాలు నిరంతరంగా ప్రజాసేవలకు ఎలాంటి అటంకాలు కలుగకుండా సాఫీగా సేవలు కొనసాగించాలన్నారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను నెలవారీగా అందజేయాలని మోటార్ వాహనాల అధికారికి తెలియజేయాలన్నారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కండీషన్‌లో ఉంచాలని డ్రైవర్లకు ఆదేశించారు. ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణలో ఉత్తమ ప్రమాణాలు పాటించేందుకు డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యాలయంలో డ్రైవర్లతో కలిసి కార్యమ్స్ ఆడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

మహిళలకు కార్గోలో రాఖీలు

వనపర్తి టౌన్, ఆగస్టు 14: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని సోదరులకు రాఖీలు పంపేందుకు కార్గో ద్వారా ఆర్టీసీ సేవలు అందిస్తుందని డీఎం వేణుగోపాల్ తెలిపారు. దూర ప్రాంతాల్లో ఉన్న సోదరులు రాఖీలతోపాటు స్వీట్ బాక్సులు, ఇతర సామగ్రిని వారి నివాసాలకు పంపేందుకు మహిళకు ఆర్టీసీ కార్గో సర్వీస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న ఆర్టీసీ కార్గో కౌంటర్లు, ఆపరేషన్ ఇన్‌చార్జిలు, సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 9154298609, 9154298610 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి
గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

విద్యార్థులు అంకితభావంతో చదవాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్‌సురభి

వనపర్తి టౌన్, ఆగస్టు 14: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని అంకితభావంతో చదవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పీజీ కళాశాల, జెఎన్‌టీయూ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాల, మర్రికుంటలోని కేజీబీవీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల తరగతి గదులు, లైబ్రరీ ,ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఇంజినీరింగ్ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులు, వసతి గృహ టెండర్ ఆగిపోవడానికి కారణాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాల నివేదికను ఇవ్వాలని, జిల్లా యంత్రాంగం తరపున అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు.

కేజీబీవీలో గణితం బోధించిన కలెక్టర్

కేజీబీవీని సందర్శించిన కలెక్టర్ ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థులకు బోర్డుపై లెక్కవేసి పరిష్కరించాలని కోరారు. ఒక అమ్మాయి సమస్యను పరిష్కరించడంతో కలెక్టర్ అభినందించి నోట్ పుస్తకాలను బహూకరించారు. లెక్కలను సులువుగా ఎలా పరిష్కరించాలో బోధించారు. విద్యార్థులను వసతులు ఎలా ఉన్నాయని, ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా.. భోజనం ఎలా ఉంటుంది, గుడ్లు, మాంసం పెడతున్నారా అని తెలుసుకున్నారు. అనంతరం ఆహార సరుకులు, వాటి నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీఎస్ రాజు, బాలికల విద్యాభివృద్ధి అధికారిణి శుభలక్ష్మి, ఎస్‌వో లోహిత, స్త్రీశిశు సంక్షేమ అధికారి రమాసుబ్బారెడ్డి ఉన్నారు.

కేజీబీవీలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్

కేజీబీవీలో ఆహార సరుకులు , కూరగాయలను పరిశీలిస్తున్న కలెక్టర్

వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- జిల్లా దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్
- 'సమయపాలన ఏదీ' కథనానికి స్పందన

గద్వాల, ఆగస్టు 14: సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. నమస్తే తెలంగాణలో బుధవారం ప్రచురితమైన 'సమయపాలన ఏది' కథనానికి కలెక్టర్ సంతోష్ స్పందించారు. జిల్లా దవాఖానను తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దవాఖానలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్యసేవలు సమీక్షించారు. డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్‌బ్యాంక్, మెడికల్ స్టోర్ గదులను పరిశీలించారు. డయాగ్నోస్టిక్ సెంటర్‌కు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నుంచి పంపిస్తున్న శాంపిల్స్, విషజ్వరాలు, డెంగీ, మలేరియా కేసుల వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన సేవలను పారదర్శకంగా అందించాలన్నారు. వైద్యులతోపాటు సూపరింటెండెంట్ సమయపాలన పాటించాలని.. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు సమయపాలన పాటించడంలేదని తమ దృష్టికి వచ్చిందని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సరిగా విధులు నిర్వహించడంలేదనే విషయాన్ని గ్రహించిన కలెక్టర్ అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అన్నిరకాల మెడికల్, డయాగ్నోస్టిక్ టెస్టులు ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో ఉన్నాయన్నారు. రాపిడ్ టెస్ట్ చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. బ్లడ్ బ్యాంక్‌లో డెంగీ రోగులకు ప్లేట్‌లెట్‌లు పెంచడానికి ఎక్కించే ఎస్‌డీపీ మిషన్‌ను పరిశీలించి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించి స్టాక్ రిజిస్టర్‌లోని వివరాలను అందుబాటులోని మందులను పరిశీలించారు. ప్రభుత్వ దవాఖానలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో సిద్ధప్ప, సూపరింటెండెంట్ వినోద్, పాథలజిస్ట్ చైతన్య, డాక్టర్ వృశాలి, ఫార్మసిస్టు వెంకటస్వామి సిబ్బంది ఉన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

గద్వాల, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవానికి పరేడ్ మైదానంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్ 9:15గంటలకు జెండావిష్కరణ చేయనున్నారు. పరేడ్‌మైదానంలో ఉదయం 10గంటలకు ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వసలహాదారు ఏపీ.జితేందర్‌రెడ్డి పతాకావిష్కరణ చేయనున్నారు. 10:05 నుంచి 10:15 గంటల వరకు ముఖ్యఅతిథుల సందేశం, 10:15 నుంచి 11గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు,11 నుంచి 11:30గంటల వరకు వివిధ రంగాల్లో కృషిచేసిన వారికి ప్రశంసాపత్రాల ప్రదానం, 11:30నుంచి 12గంటల వరకు శాఖల స్టాల్స్‌ను సందర్శించనున్నారు.

పాముకాటుతో మహిళ మృతి

పాన్‌గల్, ఆగస్టు 14: మండలకేంద్రానికి చెందిన సమ్రీన్‌బేగం(28) బుధవారం తెల్లవారుజామున పాముకాటుకు గురై మృతి చెందారు. ఎస్సై శ్రీనివాస్‌యాదవ్ కథనం ప్రకారం.. బుధవారం సమ్రీన్‌బేగం తన భర్త అవుతుల్లా ఒక పిల్లవాడితో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా.., తెల్లవాముజామున విషపురుగు కరిచినట్లు సమ్రీన్‌బేగం గుర్తించింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు నాటువైద్యాన్ని ఆశ్రయించడంతోపాటు కొంత ఆలస్యం చేశారు. ఎట్టకేలకు అప్రమత్తమైన కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త, అత్తమామపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతిరాలి తండ్రి జైనుల్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బావిలో పడి మహిళ ..

గట్టు, ఆగస్టు 14: ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతిచెందిన ఘటన గట్టులో బుధవారం చోటుచేసుకున్నది. కుటుంబసభ్యులు, స్థానికుల కథనం ప్రకారం.. కుర్వ ఈరమ్మ(35) కుటుంబ సభ్యులతో కలిసి పొలానికి వెళ్లింది. నీళ్లు తాగడానికి బావిలోకి వెళ్లి కాలుజారి పడిపోయింది. ఎంతకూ రాకపోవడంతో భర్త కుర్వ తాయప్ప బావి వద్దకు వెళ్లిచూడగా నీటిలో తేలుతూ కనిపించింది. వెంటనే ఈరమ్మను ఒడ్డుకు తీసుకొచ్చి చూడగా అప్పటికే మృతిచెందినట్లు కుటుంబసభ్యులు, స్థానికులు గుర్తించారు. కాగా ఆమె మృతితో కుటుంబంలో విషాధచాయలు అలముకున్నాయి.

బైక్ చోరీ కేసులో నిందితుడికి జైలు శిక్ష

కొత్తకోట, ఆగస్టు 14: పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో నివాసముంటున్న శ్రీనివాస్ తన(హోండా యాక్టివా) బైక్‌ను 2023 మే7వ తేదీన రాత్రి ఇంటి ఆవరణలో ఉంచాడు. తెల్లారేసరికి బైక్ కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇటీవల హైదరాబాద్‌లో బైక్ దొంగతనం చేస్తూ పట్టుబడిన కట్టెల అనూప్‌కుమార్(టింకు)ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా.. ఎక్కడెక్కడ చోరీలు చేశాడో చెప్పాడు. కొత్తకోటలో బైక్ చోరీ చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు. దీంతో హైదరాబాద్ పోలీసుల నుంచి కొత్తకోట పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై మంజునాథ్‌రెడ్డి తన సిబ్బందితో నిందితుడిని హైదరాబాద్ నుంచి కొత్తకోటకు తీసుకొచ్చి బుధవారం ఆత్మకూర్ కోర్టులో హాజరుపరిచారు. విచారించిన జడ్జి శిరీష నిందితుడికి ఎనిమిది నెలల జైలు శిక్ష రూ.200 జరిమానా విధించారు.

దాయాదులపై కత్తితో దాడి

పాన్‌గల్, ఆగస్టు 14: మూఢనమ్మకాలతో దాయాదులపై కత్తితో దాడికి పాల్పడిన ఘటన మండలంలోని నిజామాబాద్‌లో బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు యాదవ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జరుపటి నర్సింహకు గోపాల్, మహేశ్, శేఖర్ ముగ్గురు కుమారులు. వీరి తల్లి జరుపాటి చెన్నమ్మ(48) నాలుగు నెలలకిందట మృతిచెందింది. చెన్నమ్మ దెయ్యమై పట్టడంతోనే తమ పిల్లలు తరుచూ అనారోగ్యానికి గురువుతున్నారని పెద్దనాన్న కుమారుడు నరేందర్ తరచూ గోపాల్, మహేశ్, శేఖర్‌పై గొడవపడుతుండేవాడు. బుధవారం అదే విషయంపై గొడవ పడి గోపాల్‌పై కత్తితో దాడిచేయగా ఇద్దరికి గాయాలయ్యాయి. విషయంపై జరుపాటి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గోపాల్‌పేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు బుధవారం 78 సంఖ్య ఆకృతిగా నిల్చొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ హయాంలో జీపీలకు ప్రత్యేక గౌరవం

- మాజీ ఎంపీపీ కృష్ణనాయక్

ఖిల్లాఘణపురం, ఆగస్టు 14: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గ్రామాలకు ప్రత్యేక గౌరవం దక్కిందని ఎంపీపీ కృష్ణనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి నూతన పంచాయతీలకు గెజిట్ రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో నూతనంగా 5 జీపీలకు గత ప్రభుత్వంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రపోజల్ పంపించారని, గతంలో ఉన్న గవర్నర్ సంతకం చేయకపోవడంతో గెజిట్ రాలేదని పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రణాళికా సంఘం చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి నియోజకవర్గంలోని 5 జీపీలను నూతనంగా ఏర్పాటు చేస్తూ గెజిట్ తీసుకొచ్చారని తెలిపారు. మండలంలో ముందరితండా, వసురాం తండా, పెద్దమందడి మండలంలోని నాగులకుంట తండా, గోపాల్‌పేట మండలంలోని జింకలబీడు తండా, లక్ష్మీదేవిపల్లి నూతన జీపీలుగా ఏర్పాటు కాబోతున్నాయని అందుకు చిన్నారెడ్డికి గిరిజనులు, ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ నూతన జీపీలతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో 500 జనాభా ఉన్న ప్రతి గ్రామాన్ని పంచాయతీగా మార్చి అభివృద్ధిని ప్రారంభించారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ కృష్ణనాయక్

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు

మదనాపురం, ఆగస్టు 14: పీఆర్సీని వెంటనే అమలు చేయాలని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు అన్నారు. బుధవారం తపస్ కొత్తకోట ఆధ్వర్యంలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయి పడిన డీఏలను ఏరియర్స్‌తో సహా ప్రకటించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తకోట ఎంఈవో కృష్ణయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్, తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కాశీరావు, జిల్లా ఉపాధ్యక్షులు దేవన్న, శివనారాయణ, కృష్ణ, కొత్తకోట మండల గౌరవాధ్యక్షుడు బాలకొండయ్య, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవేంద్రాచారి, అరవింద్‌రెడ్డి, మదనాపురం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గెజిటెడ్ హెచ్‌ఎంలు భాస్కర్, సురేశ్, మహిళా ఉపాధ్యాయురాళ్లు శ్రీలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంపై కబ్జాదారుల కన్ను

- మా స్థలమని ఓ వర్గం వాదన
- అడ్డుకున్న కౌన్సిలర్లు

గద్వాలటౌన్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలో కబ్జాల పర్వం కొనసాగుతున్నది. ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా కబ్జాదారులు వాలిపోతున్నారు. ఈ స్థలం మాదేనంటూ బోర్డులు పెట్టేస్తున్నారు. ప్రశ్నించిన వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. జిల్లా కేంద్రంలో విలువైన ప్రభుత్వం భూములు కబ్జాదారుల చేతుల్లోకి చేరుతున్నాయి. అదేకోవలోకి పాతహౌసింగ్‌బోర్డులను ప్రభుత్వ స్థలం చేరింది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకుండిపోవడంతో వారి వ్యవహార శైలిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని పాతహౌసింగ్‌బోర్డులో సర్వే నెంబర్ 681లో 22గంటల స్థలం ఉన్నది. ఈ స్థలంలో ముళ్లపొదలు, పారిశుధ్యం పేరుకుపోవడంతో కౌన్సిలర్లు త్యాగరాజు, నరహరిగౌడ్ స్థలాన్ని శుభ్రం చేశారు. దీంతో ఓసామాజిక వర్గానికి చెందిన కొంద రు వ్యక్తులు వచ్చి ఇది మా స్థలమంటూ ఏకంగా బోర్డును పాతారు. దీంతో కౌన్సిలర్ త్యాగరాజు అడ్డుకున్నారు. ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేసిన పట్టించుకోకుండా ఎలా బోర్డును ఏర్పాటు చేస్తారని, ఇందుకు మీకేమి అధికారం ఉందంటూ కౌన్సిలర్ ప్రశ్నించారు. సదరు కబ్జాదారులు కౌన్సిలర్‌తో వాదనకు దిగారు. నీకేమి సంబంధం మాఇష్టం మా స్థలంలో బోర్డు పెట్టుకుంటే నీకేమిటని ప్ర శ్నించారు. అందుకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వ స్థలమని బోర్డు ఉంది కదా కనిపించడం లేదా.. ప్రభుత్వం మీదని నిర్ధారిస్తే బోర్డు పెట్టుకోవచ్చని.. మా కెలాంటి అభ్యంతరం లేదని సమాధానమిచ్చాడు. ఈ తతంగాన్ని అంతా అక్కడి ప్రజలు వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. ఆ వీడియో వైరల్‌గా మారి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. ఇక 681 సర్వే నెంబర్‌లో ఉ న్న 22గుంటల స్థలం ప్రభుత్వానిదా, ప్రైవేట్‌దా తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

మల్దకల్, ఆగస్టు 14: ర్యాలంపాడ్ రిజర్వాయర్ నుంచి రైతులు పంటలు సాగు చేసుకోవడానికి కాల్వలకు వదిలిన నీరు నాగర్‌దొడ్డి రిజర్వాయర్‌కు చేరున్నది. దీంతో రైతుల అవసరాల మేరకు బుధవారం నీటిపారుదల శాఖ ఏఈ సూర్యప్రకాశ్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి గంగమ్మకు పూజలు చేసి నీటిని విడుదల చేశారు.

కాల్వలకు సాగునీరు విడుదల చేయాలి

పాన్‌గల్, ఆగస్టు 14: పంటలసాగుకు కేఎల్ఐ, భీమా కాల్వలకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంతోపాటు కొత్తపేట, అన్నారంలోని సాగునీటి కాల్వలను బుధవారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా సాగునీటి సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. కేఎల్ఐ, భీమా కాల్వల ద్వారా సరిపడా నీరు రాకపోవడంతో రైతులు పంట సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని సాగునీటి కాల్వలకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న అధికారులు

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసిన మహ్మద్ హన్నాన్

మాజీ మంత్రిని కలిసిన బీఆర్ఎస్ మైనార్టీ నేత

పెద్దమందడి, ఆగస్టు 14: మండలంలోని పామిరెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నేత మహ్మద్ హన్నాన్ బుధవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మహమ్మద్ హన్నాన్ మక్కాకు వెళ్లి తిరిగి రావడంతో మాజీ మంత్రిని కలిసినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తమరి తరపున మక్కాలో ప్రార్థనలు చేసినట్లు మాజీ మంత్రికి చెప్పారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యపై డీఈ ముఖాముఖి

గద్వాల అర్బన్, ఆగస్టు 14: విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బట్టల షాపుల నిర్వాహకులతో విద్యుత్ అంతరాయంపై ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయం ఉందా.. అన్న విషయంపై అధికారులు ఆరా తీశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ రమేశ్‌బాబు, ఏఈ మూర్తి, లైన్‌మెన్‌లు నరేశ్, జయన్న, శివప్రసాద్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

గోపాల్‌పేట, ఆగస్టు 14: నిజామాబాద్‌లో ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్‌బాల్ పోటీలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ప్రణవి, మీనాక్షి, గీతా, శిరీష, మాధవి, శైలజ, స్వర